# "సౌరాజ్జెం = సౌతంతరం" ★

రచన : బృందావనం రంగాచార్య.

యాడసూసినా జాఁయ్‌మని శివాలాడుతుండయి కాంగిరేసు జండాగుడ్డలు-మడుసులంతా ఉసిమీన నడుత్తుండారు. మొగా, ఆడా, యిసచ్చనలేకుండా గుంపులు గుంపులుగా జనం గాంధీగోరి పటాలతో కాలుకు బలపాలుగట్టుకొని తిరుగుతుండరు. ఏగొందిలో సూసినా, ఏసందులో సూసినా పెవలంగా మీటింగాలు సేత్తుండారు. కోరట్లు గట్టేసిన్రు. ఇస్కూళ్ళు మూసిన్రు. పెచ్చుబ్బయ్యగారి పెద్దకొడుకు పెళ్ళినాడు మల్లే సిత్రయిసిత్రమైన రంగుకాయితాల తోరణాలతో గ్రేమమంతా సుంగారం చేశారు.

తల్లిముండామొయ్య యాడుందో గాని బిసయేలకేలు తుపాకులు, లచ్చలకు లచ్చలు దండూ, కోట్లకు కోట్లు మందుగుండూ వుండ తెల్లోడే కొయిరాట్టం బట్టుకున్న కోమిటూ యనకు దడిశాడంటే సిత్తరం, మాప్పెళియం.

వేల కేలకయివే జొత్తున్నమని బూయినొదిలిపెట్టి గేందీగోరికి దండంపెట్టి తెల్లోడు సొంతగ్రేమానికి తిరిగెల్లిపోయిన రోజంటది. అదివరకదేదో బానిసోళ్ళమైయుంటామంట, ఆనాటికాణ్ణించి సొతంతరులమంట — మని తాత ముత్తాతలోళ్ళ కైనుకాణ్ణించి గూడా దీనికోసం సొదబెట్టి రొదజేత్తుండామంట. అది నేటికి గేందీగోరిమూలాన పంటకొచ్చిందంట. మరిగత్తే దానికోసరమే పెతేడు యీరోజున యీ బెమ్మాండం జరిగితీరాల్సిందే నంట. తీర్గా చుట్టమీటుకుంటూ గూడెం యాపచెట్టుకాడ గూకుండపుడు రోశాయ యీ యిసయాలన్నీ పెద్ద మీటింగంజేసే వోడిలాగా వొళ్ళిరుసుకుంటూ సెపుతుంటే మాకందరికీ సిత్తరంగా వుండేది.

ఆ దప్పుడు సెప్పిన మాటన్నిబట్టి మా గుడిసెలన్నీ అమాంతం, ఆకాశమెత్తున లేచి మేడలయి కూకోవాల్సింది — కాని! అటువంటి పెమాదమేమీ యీ మూడేలనించీ జరగలా. మా గుడిసెలు పూరబంలాగానే యెండకెండి వానకు దడుత్తుండై. యేకూత్తె గానీ పెరిగినట్లు గనిపించలా—మాపిల్లలంతా కలకట్టేర్లుగా ఇనసపేటర్లుగా కండెకటర్లుగా మారిపోతారనీ, మనిబాస మాట్టాడరనీ, మనిలాగా బూవిమీద నడవరనీ, నడవాల్సిన అవుసరమోడిగ్గూడా వుండదనీ రోశాయ సెపుతుంటే ముందుగూకుండ పెద్దతలగుడ్డమడుసు లేమనుకుండారో గాని మొర్గ్గోడ కానుకూక్కుని పొగబీలుత్తుండ నాగుండె గతుక్కుమన్నట్టయింది. ఓరి బగవంతుడా యెంత ముంచుకొచ్చిందిరా అనుకుండాగాని యిచ్చినోడు మరిశాడట్టుంది. గూడెంలో అటువంటి గోరమేమీ యింతవరకు జరగలేదు. సల్లంగా మా పిల్లలంతా గొడ్డగుర్రాలమీద సొవార్లు దీత్తా నడెండలో పేడకళ్ళు పోగేత్తుండరు.

రోశాయి జెప్పినదాన్నిబట్టి మోరు మారిపోవాల్సింది. నేను పెతిరోజూ జూత్తుండాను కాణీలమీద, అర్ధణాలమీద తెల్లోడిమోరే సెల్లిపోతుండది — చిల్లికాణీలమీద ఆడిబొమ్మ లేదనీ, ఆణ్ణితీసేశారనీ, ఆడి పెబావం తగ్గకపోతే యిది జరిగేదికాదనీ, బుచ్చాయకూ నాకూ సెర్చ జరుగుద్ది పెతిరోజూ. బొమ్మలేదనే గాని కిరీటకం బెట్టింద్రు సూడ్రా అంటే ఆడు నామాట యినిపిచ్చుకుంటేగా ?

యీ మీటింగాలకోసం, అడావుడి వారం రోజులకాణ్ణించే మొదలయింది. ఏకంగా జేలుగొట్టుకుంటూ కూళ్ళు దాగి సందెలు గూక్కముందుబోయి సుక్క మొడిసేతనికి పెద్ద పెద్ద పందిళ్ళు రోజుకోటి కాడికివే సేత్తుండారు కుఱ్ఱాళ్ళు. ఎవుడి బజార్నాడే, ఎవుడింటి కాడాడే పైసలు జేత్తుండారు పందిళ్ళపని. పైయేటుగా గేంధీటోపీమడుసులు పరీచ్చజేత్తుండారు.

ఉసిమీన ఆకాశానికి ఎగిసిపోయినై పందిళ్ళన్నీ. ఆరోజిక నోడికీ తీరికేలేదు. యెవుడి కాడే రంయిన దౌడుతీత్తుండాడు. యెవుణ్ణీ పలకరించటాని యీలుండట్టు గనపట్టంలా—యెవుణ్ణాపినా యిరుసుకొని పైనబడేటట్టుగుండాడు. రెపరెప, టపటప లాడుతుండయి జండాలన్నీ - బొంయిన మోగుతుండయి వూదుడుగొట్టాలు.

పూరబం మనం తెల్లోడికింది వుండామనీ, ఆడు మనన్ని నీసికంగా సూసేవోడనీ, యిప్పుడు సొతంతరం అదే సౌరాజ్జెం వొచ్చింది గాబట్టి ఆ బాదలుండవనీ, ఎవుడికాడే పెబువనీ, ఇంకోడి కొంగి సలాం జెయినవసరం లేదనీ, యీ సొతంతరం నిలబెట్టుకొని మనం సుకాలు పొందాలనీ, వక పక్క వక సబలో గాంధీటోపీ మడిసి వొళ్ళిరుచుకుంటూ బారలు జాపుకుంటూ వూదుడుగొట్టాలగుండా మాట్టాడుతుండడు.

మరొక్కపక్క యేనాడూ యెద్దల మొకమెరగనాయన యెద్దల పగ్గాలు బట్టుకొని పొడుత్తయ్యేమో నని యెనక్కి ముందుకు సూసుకుంటూ బెదురుసూపుతో ముందుకుసాగిపోతుండాడు, అలవాటులేని నెత్తిటోపీజారుతుంటే పక్కకు సర్దుకుంటూ.

మన మీ సౌరాజ్జెంకోసం యెదురుసూట్టం మొదలెట్టి యెన్నేళ్ళయిందో అన్ని యెడ్డజతలతో బెమ్మాండమైన వూరేగింపొకటి లేవదీయాలంట.

రోశాయంటే గూడెంలో కూత్తె తెల్చినోడన్నాగా. ఆడు కనిపిత్తాడేమో! యిసేసొలడుగుదామంటే ఆడికి తీరిక దొరికితేగందా? ఎల్లవీ, పుల్లవీ, దాపటవీ, లోపటవీ, అవీ, యివీ, యెడ్డను దోలకరావడంతోటీ పరదాలు బరిపించడంతోటీ వూరేగింపులు లేవదీయడంతోటీ, ఆడి నడ్డి నీలక్కపోతుండది. యిడి రోజులలో ఆడిపక్కకు రాపడానికి

డొక్కునే పెద్దమనుసులంతా యిప్పుడాణ్ణి రాసుకు తిరుగుతుండారు. కళ్ళద్దాలు దగిలించిన తెలివిగల తెల్లచొక్కాల రకమంతా, ఆడితో గుసగుసలే. తల్లి ముండమొయ్య యాడుండో ఆ కీలకం అరదంగాదు. తమాశగా వుంది. పనొచ్చినపుడే వల్లాంగని తెలివిగలోళ్ళంతా రెక్కవిఱుసుకునే వోడికాడి కొత్తారాయేం? రోశాయమాత్రం మాంచి నిగా మీదుండాడు. యీలుండానాకాడు బదులు సెప్పా? నేనంటే ఆడికలుసు. యేమీ తెలియదనీ, సొతంతరం అరదంగాలేదనీ, యీ నాటోణ్ణి కాదనీ, యెగతాళిజేస్తుంటడు. నాకొకటే సందేగం, యీనాటోణ్ణి గాకపోతే యిప్పుడెట్టాగుండానా అని? యేవన్నా దేవతామడిసినా? యెదవాయ వాడనంగానే నేనీ నాటోణ్ణిగాకపోతానా? దేవతా మడిసినౌతానా? యెప్పటికాను. నే నచ్చమైన నికార్సైన యెంకాయనే.

యీదులన్నీ యిసుగులేకుండా తిరుగుతుండా. "యిది సొతంతరము గాదు. బోసుగారొత్తాశా ఆయన సావలేదు. ఆయన వస్తల్నందర్నీ యేలతాడు." యింకే యేయో పేటంచు కండవా పెళ్ళికొడుక్కుమల్లే యేసుకున్న బట్టతలాయన దంచిపారేత్తుండడు-నా గుండె బేజారెత్తింది. యిది సొతంతరం గాకపోతే యీ జలసాలకోసం యీడబ్బు దగలెయ్యడం దేనికి? అంతా వకపాలే మొత్తంగా వచ్చినాక సూసుకోగూడదా యీ యెవారాలన్నీ. యేమో అందులో యేం కిటుకుండదో? జైలుగొట్టుకుంటూ వొత్తుండ వొక పెద్దగుంపు మరి పది అంగలు ముందుకు నెట్టింది నన్ను. "ఇది సొతంతరం యేనాటికీ గాదు. మడుసుల్ని పీక్కుదినే పెబుత్వం నిలవదు. దీన్ని దింపేసి కట్టపడేవాళ్ళ పెబుత్వాన్ని తెప్పించాలి." ఇంకొక పొడుగులాగూ యేసుకున్న కళ్ళజోడాయన మొగమ్మీద బడుతున్న జుట్టు పైకినెట్టుకుంటూ పిడికినిబిగిత్తా దంచుతున్నాడు ఇది మరీ సిత్రంగా వున్నది.

ముందుకు పోతున్నకొద్దీ అన్నీ యిసుమంటివే యెతిరేకమయిన మాట ఇనబడుతుండై. ఇంకొక గడ్డపాయన మాట్లాడుతున్నాడింకో యీదిలో. "మని ఇందువులంతా కనిసికట్టుగావుండి పెబుత్వ మేలుకోవాలి. యెనకరోజులలో మనోళ్ళంతోళ్ళు యేడాలేనే లేరు. పేరు నిలబెట్టుకోవాలి." ఆయన గోల నా కరదం గాలా. "ఏకంగా వుణ్ణిచ్చడానికిగా నెంతమందో సచ్చారంట. కాని దేశమంతా రెండు ముక్కలైందంట. ఆళ్ళకు సంతోసం లేకపోతే యిది సొతంతరం గాదంట." యింకొకాయన నొక్కుతున్నాడీయిదంగా సన్నాయినొక్కు. నాకేమీ అరదం గాలా. యేది సొరాజ్జెమో? యేది సొతంతరమో — యెవుడికైనా వొకటే తెలుత్తుండది నాబోటోళ్ళకి. దేశమంతా వకమాట మీద లేనేలేదని — కాళ్ళీడ్చుకుంటూ గుడిసెకు మళ్లాను—లోన కడుగుపెట్టేతనికి ఆయిదం అయిపోయిన తిల్లికగబుగ్గ బుక్కుమంటుండది—ఆయిదప సీసా కాయకోసం గబాల్న గూటికాటికి దౌడుతీశాను.


యువదంపతులకు వెలువడినది 50 గ్రంథముల
శృంగార మార్గము త్వరపడుడు సారాంశము

# సతీపతికుతూహల రహస్యములు.

పూర్వకాలమున యువతీయువకులు కావ్యములను చదివి రసాస్వాదనము చేయుటయే గాక కామశాస్త్రమును తప్పక పఠించేవారు. రాణివాస మందలి కాంతలుకూడా దీనిని నేర్చెడివారని వాత్స్యాయనుడు వ్రాసియున్నాడు.

నేడీ కళాపరిచయము లేక యువతీయువకులు పశువర్తనమే ప్రధానముగ తలంచి వర్తించుచున్నారు. అది వారి యపరాధము కాదు. తగిన గ్రంథము లేక పోవుటే దీనికి ప్రధానకారణము. నేడీ కొరతతీరినది. సతీపతి కుతూహల రహస్యములను నీ గ్రంథము విపులముగ పూర్వాధునిక కామకళా గ్రంథములతో నిండి కళాసంబంధమగు పూర్ణ జ్ఞానమును కలిగించుచున్నది. ముద్దులొలుకు చిత్రపటములతో నిండినది.

గ్రంథము వెల రూ. 2—8—0. పోస్టేజి 7 అణాలు.

ఆర్యన్ బుక్ డిపో,
సౌకార్‌పేట, మద్రాసు.



# వ్యాపారాభివృద్ధికి!

ఇరువది సంవత్సరముల నుండియు ఆంధ్రదేశమున సర్వతోముఖముగ ప్రచారముగలిగి దేశసేవయందును, భాషాసేవయందును అగ్రస్థానము వహించిన చిత్రగుప్తయందు ప్రకటనచేసి మీ వ్యాపారాన్ని వృద్ధిపొందించుకొనుడు. పక్షపత్రికలకెల్ల చిత్రగుప్తదే అగ్రస్థానము.

| | | |
|---|---|---|
| పూర్తిపేజి | ... | రు. 75—0—0 |
| అర్థపుట | ... | 40—0—0 |
| పావుపుట | ... | 25—0—0 |

కాంట్రాక్టు ప్రకటనలకు ప్రత్యేకపు చార్జి.

ప్రచురణకర్తలకు :

పుస్తకములు, ఇతర చిల్లరపనులు సకాలమునకు
— అందముగ ముద్రించి యీయబడును. —

వివరములకు :— మేనేజరు,
చిత్రగుప్త.
6, లాయర్ చిన్నతంబి మొదలివీధి, మద్రాసు.